తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం ఆదివారం 18 జనవరి 2026 I



## అన్నదాన సమాజం భవన నిర్మాణానికి కృషి

### బండారు పేరమ్మగారి అన్నదాన సమాజం పాలకమండలి అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, జనవరి 17,(ప్రభాతవార్త)** వాడపాలెం బండారు పేరమ్మగారి అన్నదాన సత్రం ప్రస్తుతం ఉన్న పెంకుటిల్లు స్థానంలో ఆధునిక భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హామీ ఇచ్చారు శనివారం అన్నదాన సమాజం నిర్వహించిన స్వర్ణోత్సవ సంక్రాంతి సంబరాలు చైర్మన్ సభ్యులకు అభినందన సభ వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు ముందుగా చైర్మన్ సభ్యులను ఎమ్మెల్యే బండారు సత్కరించారు అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం ముగ్గులు పోటీలు తదితర పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వేడుకల్లో భాగంగా చిన్నారులను ప్రోత్సహిస్తూ చిత్రలేఖనం ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులందజేయడం అభినందనీయమన్నారు బండారు పేరమ్మగారి అన్నదాన సత్రం ఏర్పడి 106 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియజేశారు నాటి దాతల ఆశయాలు నేటికీ కొనసాగడం ప్రశంసనీయమన్నారు గతంలో ఇక్కడ జరిగిన అన్నదానంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వాడపాలెం వచ్చి బండారు పేరమ్మగారి అన్నదాన సత్రంలో భోజనం చేసి ఎందరో విద్యార్థులు చదువుకుని ఉన్నతస్థితికి చేరకున్నారన్నారు సేవాదృక్పథం కల్గిన బండారు పెద్ద వెర్రియ్య (చిట్టిబాబు)చైర్మన్ గా సభ్యులు పాలకమండలిగా రావడం మంచి పరిణామమన్నారు ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రస్తుత పాలకమండలితో కల్సి ఈ అన్నదాన సమాజం భవననిర్మాణానికి కృషిచే నాయకుడు కంఠం శెట్టి శ్రీనివాస్ పల్లి భీమారావు సామ నీటి సంఘం అధ్యక్షులు బండారు వీరబాబు వానపల్లి దేవస్థానం చైర్మన్ మద్యం శెట్టి ఆదినారాయణ గ్రామ పెద్దలు బండారు బులి తాత చీకట్ల రామారావు దేవపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## నేటి కలయికలో ఆ.. 'పాత మధురాలు



**య.కొత్తపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):** తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్న ఆ.. 'పాత' విద్యార్థులు తమ ఆ పూర్వ' క్షణాలను గుర్తుచేసుకుని మురిసిపోయారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1992-93 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల శనివారం ఆత్మీయంగా కలుసుకుని చిన్ననాటి మధుర క్షణాలను గుర్తు చేసుకుని మురిసిపోయారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సత్కరించారు. 32 సంవత్సరాలు తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉన్నందుకు ఆనందాన్ని పంచుకున్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు దిక్కుగా నిలిచి ఉండి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి మార్గాన్ని చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మద్దీ ముందుండి నడిపించిన అత్తిలి ఆదిరాజు, కర్రి వెంకటరమణ, గుబ్బల లెనిన్, ఉల్లి సురేష్, పెనుపోతుల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భావనారాయణ స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రత్యేక పూజలు...,



**. కాకినాడ రూరల్, జనవరి 17 (ప్రభాతవార్త):** మండలంలోని సర్పవర క్షేత్రం లో స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రాపాక శ్రీనివాసరావు ఆలయ మర్యాదలకు బిజెపి నేతలకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి ఈవో చేతుల మీదుగా స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అర్చకులు కిరణ్, వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను గురించి వివరించారు. కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చోడిశెట్టి రమేష్ బాబు, సివిల్ సప్లయ్ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య,తుమ్మలపల్లి నాని,శ్రీపతి సుబ్బరావు,మామిడాల శ్రీనివాస రావు,కుండల సాయి, పెద్దకాపు, కంచుమర్తి చిన్నఅప్పాజీ, విజయ రామయ్య, కోమర్తి మురళీకృష్ణ, గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొవ్వూరు కోర్టు మెజిస్ట్రేట్‌గా బొనిగే వెంకట్రావు



**గోపాలపురం జనవరి 17, (ప్రభాతవార్త):** గోపాలపురం మండలం, చిట్యాల గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది బొనిగే వెంకట్రావు కొవ్వూరు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు. ఇటీవల రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన నియామకాల నోటిఫికేషన్ ద్వారా ఈయన ఎంపికయ్యారు. ఈయన 1991వ సంవత్సరంలో కొవ్వూరు బార్ అసోసియేషన్ లో న్యాయవాద వృత్తి చేపట్టారు. 2013వ సంవత్సరం నుంచి చిట్యాల విల్లేజ్ లీగల్ కేర్ అండ్ రీసోర్స్ గా, అదేవిధంగా ఎస్బిఐ చిట్యాల శాఖ ప్యానల్ అడ్వకేట్ గా ఆయన పని చేశారు. ఈయన ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎ ఏకనామిక్స్ పూర్తి చేశారు. అదేవిధంగా ఏలూరు సర్ సీఆర్ రెడ్డి కాలేజీలో 'లా' పట్టా పొందారు. ఈనెల 19న ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయా ఆధారిత కుటుంబ నేపథ్యంలో జన్మించిన బోనిగే వెంకట్రావు.. జడ్జిగా నియామకం అవడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని గ్రామ ప్రజలు, తోటి న్యాయవాధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అగ్ని బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**రౌతులపూడి జనవరి 17 (ప్రభాత వార్త)** రౌతులపూడి మండలం రాఘవ పట్నం శివారు సార్లంకలో అగ్ని బాధితులను జనసేన నాయకులు శనివారం పరామర్శించి నిత్యవసర వస్తువులు అందించారు. కాకినాడ ఎం పి ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాలు ఈ కార్య క్రమాన్ని నిర్వ హించినట్లు ఆపార్టీ నాయకులు మేడిశెట్టి సూర్య కిరంతెలిపారు. సుమారు 33కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించారు.ఆపదలో ఉన్నవారిని ఆడుకోవటంలో జనసేన ఎప్పుడూ ముందులో ఉంటుందని తుని బ్లాక్ ఆత్మకమిటీ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం అన్నారు. బాది తులందరికీ ఇనుప పెట్టులు, చలి కోటు లు, దుస్తులు అందించారు. ఈ కార్య క్రమంలో రౌతుల పూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ షలీమ్, లింగంపర్తి కోపరేటివ్ అధ్యక్షులు, పెంటకోట మోహన్, మండల ఉపాధ్యక్షుడు ఎన్,నాగాసత్యనరాయణ,బచ్చుల నానాజీ తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ కో ప్రాజెక్ట్ రాకతో పారిశ్రామిక చరిత్రలో సరికొత్త అధ్యాయం

### -- రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**కాకినాడ రూరల్, జనవరి 17 (ప్రభాతవార్త):** కాకినాడ నగరానికి గ్రీన్ కో ప్రాజెక్టు రావడం పారిశ్రామిక చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. కాకినాడలో ఏర్పాటు చేయనున్న ప్రపంచ స్థాయి గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , బిజెపి అధ్యక్షుడు మాధవ్ కలిసి శనివారం శంకుస్థాపన చేయడం అత్యంత చారిత్రాత్మక ఘట్టమని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 1.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో నిర్మితమవుతున్న ఈ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు ద్వారా కాకినాడ నుంచే జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి దేశాలకు గ్రీన్ ఎనర్జీ ఎగుమతి కానుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వివరించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవడమే కాకుండా, వేలాదిమందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శిగా నిలవనుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇంతటి చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని పేర్కొన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. కాకినాడ కేంద్రంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రారంభమైన ఈ కొత్త ప్రయాణం రానున్న తరాలకు స్థిరమైన భవిష్యత్తును అందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఉప్పలపాడు యువత సేవలు అభినందనీయం



**గండేపల్లి జనవరి 17(ప్రభాతవార్త):** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో సత్తి సోమరాజు ఆర్పిఎఫ్ విశ్రాంతి రైల్వే ఉద్యోగి,ఉద్యోగంలో ఉండగా పబ్లిక్ హాలిడేస్ లో డ్యూటీలో ఉన్నరోజులకు అదనంగా జనవరి నెలలో వచ్చే సెలవు వేతనం డబ్బులను తను పుట్టిన ఉప్పలపాడు గ్రామంలో వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు సంక్రాంతి పండగ రోజున కొత్త బట్టలు,స్వీట్లు ఇచ్చి వారితో పండుగ సంతోషాన్ని పంచుకుంటున్నారు. ఈసందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ సత్తి సోమరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 2010 నుంచి సుమారు17 సంవత్సరాలు నుండి నిరాటంకముగా కొనసాగిస్తున్నామని ఇందుకు డబ్బులు రూపంలో, సేవరూపంలో,ఉద్యోగస్తులు సేవా భావం గల పెద్దల సహకారంతో గ్రామంలోవృద్ధులు,వికలాంగులు, పేదవారు వితంతువులకు కొత్త బట్టలు,అరకేజీ స్వీట్ బాక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సిరిదేళ్ళ శ్రీనివాస్,పి శ్రీను,యస్ కిరణ్,రమేష్,కె గోవింద్,పి చంటి,ప్రసాద్,ఎస్ కె తాతాజీ,ఆలీ,పీవి ప్రసాద్,దాసరి వెంకటేష్,పి శ్రీను ల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## వైభవంగా ప్రభల తీర్ధ మహోత్సవం..



**అంబాజీపేట, జనవరి 17, ప్రభాతవార్త..** సంక్రాంతి సందర్భంగా అంబాజీపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ముక్కనుమ రోజున నిర్వహించే ప్రభల తీర్థం (చక్రతీర్థం) శనివారం అత్యంత వైభవంగా జరిగింది. 120 సంవత్సరాల చరిత్ర కలిగిన చక్రతీర్థం నేడు ప్రభలతీర్థం గా కొలవబడుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మాచవరంలో వేంచేసియున్న శ్రీపార్వతీ రాజేశ్వరస్వామి, కందుల మల్లేశ్వరస్వామి, యువగణపతి ఆలయాల వద్ద నుంచి ప్రభలను పురవీధుల్లో గౌడ యువసేన ఊరేగింపుగా అంబాజీపేట సెంటర్ కు తీసుకొచ్చారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ప్రాంతంలో కొలువుతీరిన ప్రభలను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. రుద్ర ప్రభలను దర్శించుకుని, తీర్థాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజుపర్యవేక్షణలో అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. తీర్థం ముగిసిన అనంతరం అర్చకులు మాచరి సూరిబాబు సమక్షంలో ప్రభలతో గ్రామోత్సం నిర్వహించారు. తీర్థంలో గౌడ యువసేన ఆధ్వర్యంలో వెంకీ ఈవెంట్స్ వారిచే ఆర్కెస్ట్రా, సుమశ్రీ మెడికల్ స్టోర్స్ చిటికెన వెంకటరామయ్య (నాని)సన్స్ ఆర్థిక సహకారంతో రవి మ్యూజికల్ నైట్, ప్రభల ఉత్సవ కమిటీ వారిచే లక్ష్మీ గణపతి తీన్మార్, శ్రీ గౌరీ సీతామహాలక్ష్మి కోలాటం, శ్రీ సిద్ధి వినాయక క్యాటరింగ్ రేలంగి బాబి సన్స్, యాగన సత్య కోటి లింగేశ్వరరావు బ్రదర్స్,సన్స్ వారిచే పొడుగు మనుషులు, చోటోమోటో బొమ్మలు సాంస్కృతిక ప్రదర్శనలు,సినీ ఆర్కెస్ట్రా పలువుర్ని అలంరిచాయి. శ్రీ కందుల మల్లేశ్వర స్వామి వారి ప్రభకు నంది వాహనం చిటికెన సత్యనారాయణ సన్స్ (కాసు, చినరాజా), సింహాసనం వాస్తు జ్యోతిష్య పండితులు, దైవజ్ఞ రత్న రేలంగి కుమార్ శంకర్ గౌడ్, యువ గణపతి స్వామి వారి ప్రభకు సింహాసనం, మూషిక వాహనం ఉర్రింకి నాగేశ్వరరావు, వెంకటకృష్ణలు సమర్పించారు. స్వామివారి రుద్ర ప్రభలను అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ,అటవీశాఖ ఐటీ సలహాదారుడు పెన్నమరెడ్డి నాగబాబు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి– సుబ్బారావు, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ,శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, కొర్లపాటి ఢిల్లీ, దొమ్మేటి సాయికృష్ణ, నేలపూడి స్టాలిన్ బాబు, పేరి శ్రీను,కొర్లపాటి కోటబాబు తదితరులు దర్శించుకున్నారు. అంబాజీపేట మండల గౌడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీరిన రాంబాబు, దాసరి శ్రీనివాసరావు, కొండేటి వెంకటపతి, చిటికెన షణ్ముఖరావు,చిటికెన నాని, దాసరి చిన్న, యాగన వంశీ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే సత్య ప్రభ

### -- నియోజకవర్గ సమస్యలు,సార్లంక ప్రమాదంపై వినతి..



**ప్రత్తిపాడు, జనవరి17 (ప్రభాతవార్త)** కాకినాడ లో గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ శనివారం కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలతో పాటు ఇటీవల రౌతులపూడి మండలం సార్లంక గిరిజన గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజనులకు ఇళ్ళ నిర్మాణంకు సత్వర అనుమతులు వచ్చేలా చేయాలని సీఎం కు సత్యప్రభ వినతి పత్రం అందించారు. ప్రమాదం కు గల కారణాలు వివరించారు.అలాగే ఏలేశ్వరం మండలంలోని రమణయ్యపేట – జె.అన్నవరం రహదారి నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఏఎమ్ గ్రీన్ సంస్థ వారు 18 వేల కోట్ల తో కాకినాడలో "గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా" పరిశ్రమ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని దీని ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందన్నారు.శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఎంపీ సానా సతీష్ బాబు, కూటమి నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, జనవరి 17 (ప్రభాతవార్త) :** కాకినాడ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వాగతం పలికారు. విమానాశ్ర యానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభివాదం చేశారు. స్వాగతం పలికినవారిలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## జాతీయరహదారిపై ఎడారి ఓడలు



**రావులపాలెం, జనవరి 17 (ప్రభాతవార్త) :** రావులపాలెం జాతీయ రహదారిపై ఎడారి ఓడలు కనువిందు చేసాయి. ఎడారి ప్రాంతాలకు చెందిన ఒంటెలు ఒక్కసారిగా జాతీయ రహదారిపై రోడ్డు దాటుతూ వెళ్లడం స్థానికులను, ప్రయాణికులను ఆకట్టుకుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా తమ జీవనోపాధి కోసం ఈ ఒంటెలను ఇక్కడికి తీసుకొచ్చామని వాటిని తీసుకువచ్చిన వారు తెలిపారు. గ్రామ గ్రామాలకు తిరుగుతూ పిల్లలు, పెద్దలను ఒంటెలపై ఎక్కించుకుని తిప్పుతూ వారు ఇచ్చే డబ్బులతో జీవనం సాగిస్తున్నామని చెప్పారు. పండుగ సీజన్‌లో ఈ వృత్తితో కొంత ఆదాయం లభిస్తుందని, ప్రస్తుతం సంక్రాంతి ముగియడంతో మళ్లీ గ్రామాలు తిరుగుతూ చివరకు తమ సొంత గ్రామాలకు వెళ్లిపోతామని వెల్లడించారు.జాతీయ రహదారిపై ఒక్కసారిగా ఒంటెలు కనిపించడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది అయినప్పటికీ ఎడారి ఓడలైన ఒంటెలు రహదారిపై నడిచిన దృశ్యం కనువిందు చేసింది.

## నయనానందం.. ఆధ్యాత్మిక పరమానందం..జగ్గన్నతోట ప్రభల తీర్థం..

### తీర్థం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట,జనవరి 17, (ప్రభాతవార్త):** జగ్గన్నతోట ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థం అత్యంత ఘనంగా,అంగరంగ వైభవంగా జరిగిందని,తీర్థం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి మరునాడు కనుమనాడు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థంను రాష్ట్ర ప్రభుత్వం "రాష్ట్ర పండుగ" గా గుర్తించిన మొదట ఏడాది జరిగిన ప్రభల తీర్థంలో సుమారు 5 లక్షల పైగా భక్తులు పాల్గొన్నారని అంచనా.గత ఏడాది కంటే ఈ ఏడాది లక్షలాదిమందికి పైగా భక్తులు జగ్గన్నతోటలో కొలువైన ఏకాదశ రుద్రుల దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందకరమైన విషయమన్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో ఈ కార్యక్రమం మరింత ఘనంగా, రాష్ట్ర స్థాయిలో విశేష గుర్తింపు పొందేలా నిర్వహించగలిగామని, ఇంతటి ఘన విజయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్,రాజ్యసభ సభ్యులు సాన సతీష్, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, సాంస్కృతిక, సృజనాత్మక చైర్పర్సన్ పొడపాటి తేజస్విలకు నా తరపున, నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం జగ్గన్నతోట ప్రభల తీర్థం ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగినదని,ఏకాదశ రుద్రులు ఈ తోటలో సమావేశమై లోక కల్యాణం కోసం చర్చిస్తారని పురాణాలలో ప్రస్తావన ఉందని తెలిపారు. ఈ ప్రభల తీర్థం ద్వారా ప్రజలంతా సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని రుద్రులు ఆశీర్వదిస్తారని ఆకాంక్షించారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థానికి తరలివచ్చిన భక్తులందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేసారు.అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి. అశోక్,జిల్లా ఎస్పీ రాహుల్ మీనా,డి.ఎస్.పి మురళీమోహనరావు, ఆర్డీఓ పి.శ్రీకర్, పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రరాజు భీమరాజు,పోలీస్ సిబ్బందికి,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు.

## సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్. : మంత్రి కందుల దుర్గేష్.



**కడియం ,జనవరి 17 (ప్రభాతవార్త)** సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని వాటిని కాపాడడంలో గోదావరి జిల్లా వాసులు ముందు వరుసలో ఉంటారని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని కడియం మండలం, కడియపులంక గ్రామ దేవత అయిన శ్రీ ముసలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగవల్లుల పోటీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు వందమంది చిన్నారులు, యువతులు, మహిళలు పాల్గొని వేసిన రంగవల్లులను ఎంపిక చేయడం న్యాయ నిర్ణేతలకు కష్టంగా మారింది. మొదటి బహుమతిగా బంగారపు బిస్కెట్టు , లగ్జరీ సోఫా కం బెడ్ ద్వితీయ బహుమతి, వెండి ఆభరణాలను తృతీయ బహుమతిగా ఆలయ కమిటీ ప్రకటించింది. రంగవల్లుల పోటీలలో మొదటి మూడు స్థానాల ఎంపికైన విజేతలతో పాటు, పోటీల్లో పాల్గొన్న అందరికీ విలువైన బహుమతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి కందుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కందుల మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకొని ఎంతో ఖర్చుతో ఆలయ కమిటీ నిర్వహిస్తున్న ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమని, సంక్రాంతి అంటేనే ముగ్గులకు ప్రాధాన్యత ఇస్తారని రంగురంగులతో చూడ ముచ్చటగా వేసిన ముగ్గులు ఒకే చోట కనిపించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే తరంవారికి రంగవల్లుల విశిష్టతను తెలపాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ ముసలమ్మ తల్లి ఆలయ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసు చేసిన వ్యాఖ్యానం, ప్రముఖ కవి నుజెల్ల శ్రీనివాసు గోదావరి పై వినిపించిన గీతం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భారీ స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అనుభవాలే ప్రస్తుత విద్యార్థులకు దిక్సూచి: జిల్లా కలెక్టర్.




**మామిడికుదురు.జనవరి 17(ప్రభాతవార్త)** ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పూర్వ విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు పూర్వ విద్యార్థులు తమ స్వగ్రామాలకు చేరుకునే సందర్భంలో ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా వారి అనుభవాధారిత కెరీర్ ప్రణాళికలను ప్రస్తుత విద్యార్థులకు తెలియజేసి ప్రేరణ కల్పించవచ్చన్నారు. కెరీర్ డెవలప్‌మెంట్ కోసం కరపత్రాలు, డిజిటల్ పోర్టల్‌ల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌లను జిల్లా కలెక్టర్ పూర్వ విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. భవిష్యత్ కెరీర్‌ను రూపుదిద్దుకున్న పూర్వ విద్యార్థులు ఇక్కడి నుంచి ప్రపంచవ్యాప్తంగా విజయాలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న రంగాల్లో దశలవారీగా అభివృద్ధి సాధించాలని కోరారు. కెరీర్ డెవలప్‌మెంట్ ప్లాన్ లేకుండా ఉన్నత లక్ష్యాలు సాధ్యం కావని తెలిపారు. విద్యార్థులు తమ బలాలు, బలహీనతలు, ఆసక్తులను స్వీయ మూల్యాంకనం చేసుకుని వ్యవసాయం, సాంకేతికత, పరిపాలన వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సాధనాలు, భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్‌లో ప్రావీణ్యం సాధించాలని అన్నారు.ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రభుత్వ పరీక్షలు, స్కాలర్‌షిప్‌లు, ఇంటర్న్‌షిప్‌ల కోసం ప్రయత్నించాలని తెలిపారు. వైఫల్యాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాధారిత కెరీర్ ప్రయాణాన్ని ఒక సమగ్ర పోర్టల్ ద్వారా పంచుకోవడం అభినందనీయమని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచడంలో దోహదపడుతుందన్నారు. కెరీర్ డెవలప్‌మెంట్ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి, బాధ్యతాయుత పౌరులుగా ఎదగడం కూడా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి నవీన్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో కెరీర్ డెవలప్‌మెంట్ సాంకేతికతతో కలిసి సాగాలని, ఈ పోర్టల్ పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థుల మధ్య బలమైన వారధిగా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో పి. నాగేశ్వర రావు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. మమ్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించాలి : ఎమ్మెల్యే బండారు



రావులపాలెం, జనవరి 17 (ప్రభాతవార్త) : నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్రేయపురం ఉత్సవం, సంక్రాంతి సంబరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యామానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల మంత్రులు సైతం కొనియాడేలా విజయవంతం చేసిన వారందరికీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సమిష్టి కృషితో కోనసీమ వైభవం ప్రపంచానికి చాటేలా కృషి చేశారని కొనియాడారు. ఆత్రేయపురం ఉత్సవం, కొత్తపేట ప్రభల తీర్థం మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్, పెచ్చెట్టి చిన్నారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన బూత్ కన్వీనర్ల కుటుంబాలకు అండగా ఉంటాం

### బూత్ కన్వీనర్లను కోల్పోవడం బాధాకరం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం, జనవరి 17 (ప్రభాతవార్త) : రావులపాలెం లో ఇటీవల మృతి చెందిన బూత్ కన్వీనర్ల కుటుంబాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం పరామర్శించారు. రావులపాలెం గ్రామానికి చెందిన 81వ బూత్ కన్వినర్ నేకూరి ప్రసాద్, గోపాలపురం గ్రామానికి చెందిన 131వ బూత్ కన్వినర్ పులిదిండి భీమరాజు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ఇరువురు బూత్ కన్వీనర్లను కోల్పోవడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను బూత్ లెవల్లో ప్రజల్లోకి తీసుకువెళ్లేది బూత్ కన్వీనర్లేనన్నారు. పరామర్శించిన వారిలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల రాంబాబు, అధికారి నాగు తదితరులు ఉన్నారు.

## ప్రభలు తయారుచేసే వారికి సత్కారం



అమలాపురం, జనవరి17,(ప్రభాతవార్త) సంక్రాంతి పెద్దపండుగ ప్రభలను తరతరాలుగా తయారు చేసి హిందూ సంప్రదాయాలను కాపాడుతున్న వివిధ వీధులకు చెందిన వారిని గనికమ్మ సేవా సంఘం వారు ఘనంగా సత్కరించారు. శ్రీ గండువీధి,నల్లా వీధి,ఈదరపల్లి, మెట్ల కాలనీ, అన్నా బత్తులవీధికి చెందిన గారపాటి శాస్త్రి,కడియం రమణ, కోటిపల్లి పద్మరాజు,బట్టు మల్లేశ్వరావు, అన్నాబత్తుల వారి వీధి యూత్ వారిని జ్ఞాపికని అందజేసి దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సాంప్రదాయాన్ని వదిలిపెట్టకుండా ప్రతి పండుగకు ప్రభలు తయారుచేసి గనికమ్మ ఆలయం వద్దకు తీసుకుని వస్తున్నందుకు వారిని ప్రజలందరూ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆకుల నాగేశ్వరరావు,నల్లా సాయి, ఒంటెద్దు నాగేశ్వరరావు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, దూలం శ్రీరామమూర్తి, కొమ్ముల రాము,యాళ్ల జగ్గారావు, మామిడిపల్లి రాంబాబు,ముచ్చర్ల బాబి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయల జయంతి వేడుకలు



రావులపాలెం, జనవరి 17 (ప్రభాతవార్త) : శ్రీ కృష్ణ దేవరాయలు 16 వ శతాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగర సామ్రాజ్యానికి చెందిన ప్రముఖ రాజు ఆయన 1509 నుండి 1529 వరకు పాలించారని ఆయన పాలనలో విజయనగర సామ్రాజ్యం అత్యంత శక్తివంతమైనది మరియు సాంస్కృతికంగా అభివృద్ధి చెందిందని నందం కాశీ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని శ్రీ కృష్ణ దేవరాయల 555 వ జయంతి సందర్భంగా శనివారం జాతీయ రహదారి చెంతనే ఉన్న సీతారామ ఆటో యూనియన్ బిల్డింగ్ వద్ద ఉన్న శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి నందం కాశీ,సీతారామ ఆటో యూనియన్ సెక్రెటరి యార్లగడ్డ సత్తిబాబు,మాజీ ప్రెసిడెంట్ చదలవాడ మసేను, యార్లగడ్డ మమ్ము పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే శ్రీ కృష్ణ దేవారాయల కాపు కళ్యాణ మండపంలో ప్రెసిడెంట్ నందం వీరవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నందం కాశీ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రజలలో న్యాయబద్ధతను పెంచారని అలాగే సామాజిక న్యాయం కృష్ణ దేవరాయలు సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారని పేదలకు సహాయం అందించారన్నారు. అలాగే మాజీ ప్రెసిడెంట్ చదలవాడ మసేను మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఘనతను చాటిన ధీరోదాత్తుడని కొనియాడారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పనిచేసే వారు చరిత్ర హీనులవుతారు. కృష్ణదేవరాయలను అవమానించడం అంటే తెలుగు భాషను అవమానించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ యూనియన్ నాయకులు, కాపు నాయకులు పాల్గొన్నారు

## గో సంరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో "గోపూజ"



కడియం ,జనవరి 17 (ప్రభాతవార్త) భారతీయ సంస్కృతిలో గోవుకు దేవతా స్థానం ఉందని, గో సంరక్షణ అనేది ధర్మాన్ని పాటించడంలో భాగమని గో సంరక్షణ సేవా సమితి అధ్యక్షుడు గిరజాల బాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కడియం గ్రామంలో, శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి గో సంరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో, కనుమ పండుగ సందర్భంగా గో సంరక్షణ సేవాసమితి అధ్యక్షులు గిరజాల బాబు, రామకృష్ణ తులసి దంపతులు తదితర భక్తులచే, శివాలయం పూజారి అప్పలి మల్లేశ్వరరావు, శ్రీమన్నారాయణ (చిన దేవుడు) వేదమంత్రాలు మధ్య ఘనంగా గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు పశుసంపదపై ఆధారపడి ఉంటాయని, గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గిరజాల నాగేశ్వరరావు, శివాలయం చైర్మన్ తోరాటి శ్రీను, వెలుగుబంటి అచ్యుత్ రామ్, ఆకుల శ్రీధర్, ఆర్ఎస్ఎన్ మూర్తి, చిక్కాల ఉమామహేశ్వరరావు, దొడ్డా బుజ్జి, కుసునూరి బాబులు, గారపాటి తాతబ్బాయి, చిక్కాల శ్రీను, దాసరి నాగేంద్ర, పున్నమిరాజు వీర్రాజు, మర్రి చంద్రరావు, పూడి బ్రహ్మం, పిండి నాగరాజు, కోసూరి సూరిబాబు, మందపల్లి త్రిమూర్తులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విరబూసిన మామిడి



యు.కొత్తపల్లి, (ప్రభాతవార్త): మండలంలోని పలు గ్రామాలలో మామిడి చెట్లు పూత విరబూసి కనిపిస్తున్నాయి. మామిడి విర బూయడంతో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టారు. పూత దశ నుంచే రక్షించుకునేందుకు చర్యలు తీసుకుం టున్నారు. ఇప్పటివరకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో దిగుబడి వస్తుందని రైతులంటున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వాసిరెడ్డి ఏసుదాస్



కాకినాడ రూరల్, జనవరి, 17 (ప్రభాతవార్త): కాకినాడలో ఏ ఎమ్ గ్రీన్ కో అమ్మోనియా యూనిట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను ఆంధ్రాకాపు సద్భావన సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి , మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ వాసిరెడ్డి ఏసుదాసు మర్యాదపూర్వకంగా కలిసి కాపుల సంక్షేమానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి వారి ఆలయానికి భక్తులు తాకిడి.

ఆత్రేయపురం, జనవరి, 17,(ప్రభాత వార్త) ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాల స్వామి వారి ఆలయం శనివారం ముక్కనుమ పర్వదినం కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. దర్శనం అనంతరం వరంగల్ చెందిన తేజావత్ నితిన్, నిఖిల్ శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు. విజయవాడ చెందిన బి.వి. ఎస్. ఫణి కిరణ్ శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు. హైదరాబాద్ చెందిన జి. వెంకట ఆదిత్య శర్మ శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు. విశాఖపట్టణం చెందిన వైధన హర్షిత్ శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.10,116/- వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## మగటపల్లి రామాలయానికి రూ.1.11 లక్షల విరాళం



మామిడికుదురు.జనవరి 17(ప్రభాతవార్త) మామిడికుదురు మండలం లోని మగటపల్లి గ్రామంలో ఉన్న శ్రీసీతా రామాలయం పునఃనిర్మాణానికి బొలిశెట్టి కుమార్ వారి కుమార్తె నిశిద పుట్టినరోజును పురస్కరించుకుని రూ.1,11,111 విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని నిశిద కుటుంబ సభ్యులు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శిదిలావాస్థకు చేరిన రామాలయాన్ని ప్రజల విరాళాలతో పునఃనిర్మిస్తామని కమిటీ ప్రతినిధులు బొలిశెట్టి శేఖర్, సతీష్, పిల్లా శ్రీను,బొలిశెట్టి సత్తిబాబు,సూరిశెట్టి శ్రీను తెలిపారు. విరాళం అందించిన దాత కుటుంబాన్ని కమిటీ ప్రతినిధులు అభినందించారు.

## విజేత మహిళలకు బహుమతుల ప్రధానం



గోపాలపురం డిసెంబర్ 17, (ప్రభాతవార్త): గోపాలపురం మండలం కొవ్వూరుపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. ఈ పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు కుర్చీల పోటీలు, బెలూన్ పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి రిటైర్డ్ పోలీస్ అధికారి వెంకట రామారావు, ఏఈ చిలకా వెంకట్రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కొవ్వూరుపాడు గ్రామ సర్పంచ్ లక్ష్మణ స్వామి, వారి కుమారుడు చిలకా సురేష్ ఆర్థిక సౌజన్యంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో మొదటి విజేత గాయత్రీకి కుక్కర్, ద్వితీయ విజేత ఎన్.రామతులసికి ఫ్యాన్, తృతీయ స్థానంలో నిలిచిన వారికి బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు సంక్రాంతి సంబరాలను హాయిగా ఆస్వాధించారు. చిన్నారులచే నిర్వహించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేగివాడ నాగేశ్వరరావు, నాగబాబు, చిలక సాయితేజా తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ



గండేపల్లి జనవరి 17 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెంకు చెందిన మండల ఉపాధ్యక్షులు కుంచే రాజా మాతృమూర్తి కుంచే మాణిక్యంబ 80 వ జన్మదిన సందర్భంగా సంక్రాంతి ని పురస్కరించుకుని శనివారం చీరలు పంపిణీ చేశారు. సూరంపాలెం,రామేశశీ పేట గ్రామానికి చెందిన సుమారు 500 మహిళలకు వైస్ ఎంపీపీ కుంచే రాజా చేతుల మీదుగా చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరింట అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడి హత్యపై వైసీపీ నిరశన




అమలాపురం,జనవరి17, (ప్రభాతవార్త) పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మండా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం అమలాపురం నందు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. అమలాపురం ఈదరపల్లి నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,మాజీ మంత్రి,ప్రస్తుత పిఏసి మెంబర్, అమలాపురం నియోజకవర్గ పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్,మాజీ ఎంపీ చింతా అనురాధ,అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయేల్, కుడుపూడి సూర్యనారాయణ రావు,ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ సతీష్,పి గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,వంటెద్దు వెంకన్నాయుడు,నాగిరెడ్డి,నాయకులు పితాని బాలకృష్ణ, కుడుపూడి బాబు, నాయకులు,ప్రజాప్రతినిధులు పెద్దయెత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని,శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.

## తుమ్మలపల్లి పరామర్శ



గండేపల్లి జనవరి 17 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం మల్లేపల్లిలో బత్తుల కాపు తల్లి మృతిచెందడంతో జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి జనసేన నాయకులు బత్తుల వెంకటరమణ, యర్రమళ్ళ రాజు, రావిపాటి వెంకటరావు, రామకుర్తి బ్రాహ్మజీ, మాదారపు వీరబాబు, గంధం శ్రీను, అడబాల వీరబాబు మల్లేపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

## ఖతర్ నుంచి మహిళను తీసుకువచ్చిన అదికారులు



అమలాపురం కలక్టరేట్, జనవరి 17,(ప్రభాతవార్త) ఖతార్ దేశంలో ఒక బాబా ఇంటిలో పనిచేస్తుండగా కింద పడి కాలు కి దెబ్బతగిలి పనిచేయలేక నరకయాతన పడిన ఉప్పలగుప్తం మండలం పేరాయిచెరువు గ్రామానికి చెందిన పి.వెంకటలక్ష్మి ని క్షేమంగా ఇండియాకు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల. పేరాయిచెరువు కు చెందిన పి.వెంకటలక్ష్మి గత సంవత్సరం జులై నెలలో ఖతార్ దేశం వెళ్ళింది అక్కడ ఒక బాబా ఇంటిలో పనికి కుదిరింది. అక్కడ పనిచేస్తుండగా కాలు జారి పడిపోయింది. కాలికి బలమైన గాయం తగలడంతో కాలి గాయంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టుందని,పని చేయలేక పోతుంది. అక్కడ ఇంటి యజమానులు పని చేయక పోతే కుదరదు అని వారు బలవతంగా పనిచేయిస్తున్నారని దానివల్ల మా అక్క చాలా మానసిక,శరీరక ఇబ్బందులు ఎదుర్కొంటుందని కనీసం వాళ్ళు హాస్పిటల్ కూడా తీసుకుని వెళ్లడం లేదని తమ అక్కను ఖతార్ దేశం నుండి ఇండియాకు క్షేమంగా తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కీ సోదరుడు డి.కృష్ణమూర్తి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఆశ్రయించి గోడును చెప్పుకోవడం జరిగింది. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందాన్ని ఆమెను క్షేమంగా స్వదేశానికి తీసుకుని రప్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం అక్కడ ఏజెంట్ కుటుంబ సభ్యుల సహకారంతో ఆమెను తిరిగి రప్పించే ఏర్పాట్లు చేపట్టి స్వదేశానికి సురక్షితంగా చేర్చడం జరిగిందని నోడల్ అధికారి, డిఆర్ఓ కే మాధవి సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ తెలిపారు.

## మందేశ్వర (శనీశ్వర స్వామి)కి భక్తులు తైలాభిషేకములు

### స్వామి వారికీ 2.90 లక్షల ఆదాయం



కొత్తపేట, జనవరి 17, (ప్రభాతవార్త) పురాణ ప్రసిద్ధిగాంచిన మందపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మందేశ్వర (శనీశ్వర) స్వామివారికి భక్తులు తైలాభిషేకములు నిర్వహించారు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అలాగే ఆలయ కార్య నిర్వహణ అధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు సర్వ దర్శనాలు తైలాభిషేకములు ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు స్వామివారికి మొత్తం రూ 2లక్షల 90 వేల 174 ఆదాయం వచ్చినట్లు ఈ ఓ సురేష్ బాబు తెలిపారు

## వృద్ధులకు చీరలు దుస్తులు పంపిణీ



ప్రత్తిపాడు,జనవరి17(ప్రభాతవార్త) ప్రత్తిపాడు శారద వయోవృద్ధాశ్రమంలో వైసీపీ నియోజకవర్గ విభాగం అధ్యక్షుడు సకురు గుర్రాజు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన చీరలు, దుస్తులను వృద్ధులకు గుర్రాజు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమాజం లో వృద్ధులు ను ఆదుకోని గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృద్ధాశ్రమం లో ఉన్న నిరుపేదలను తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది లింగంపల్లి శివ,సకురు సూరాజ్, గుర్రాజు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి శోభతో వాడపల్లికి భక్తులు తాకిడి.

### స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.50 లక్షలు



ఆత్రేయపురం,జనవరి, (ప్రభాత వార్త) కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిచెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం సంక్రాంతి శోభతో భక్తుల తాకిడి తో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణ తో మర్మోగాయి. వేకువజామున ఆలయ అర్చకులు.. స్వామి వారికి అర్చన, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఐశ్వర్య హోమం, బాల భోగం, నివేదన, , సుప్రభాత సేవ,తొలి హారతి ఘనంగా నిర్వహించారు. దీంతో ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన రద్దీ.. రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, బెంగళూరు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. 80 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 35 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రత్యేక దర్శనాలు తదితర ద్వారా స్వామివారికి రూ.50 లక్షలుపైబడి ఆదాయం సమకూరినట్లు డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహ్నధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారిని రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావులు కుటుంబ సభ్యులతో కలసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ జిల్లాల నుండి ఆర్టిసి సంస్థ ఈ ఆలయానికి ప్రత్యేక బస్సులను నడిపారన్నారు. వృద్ధులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు స్వామి దర్శనానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసామన్నారు. వారిని ప్రత్యేక వాహనాల్లో ఆలయానికి తీసుకువవచ్చినట్లు వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించినట్లు డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజులు తెలిపారు. సూపరింటెండెంట్ పులపర్తి, రాంబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్,వై శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ కుమార్, వర్మ, మనోజ్, జూనియర్ అసిస్టెంట్లు, ప్రసాద్, నందీశ్వరుడు, ఎపుగంటి సుబ్బారావు, ఏపుగంటి వెంకటేష్, వెంకన్న, గ్రామస్తులు రావులపాలెం రూరల్ సీఐ, సి హెచ్, విద్యా సాగర్, ఎస్ ఐ, ఎస్ రాము, దేవస్థానం సిబ్బంది, వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసారు. స్వామివారిని సాయంత్రం జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.


## ప్రత్తిపాడు సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ.. జడ్జి ఎల్. గోపీనాథ్



ప్రత్తిపాడు,జనవరి17(ప్రభాతవార్త) ప్రత్తిపాడు సబ్ జైలు ను జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. జైలు వాతావరణాన్ని పరిశీలించారు. ఖైదీలను వారికున్న ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. జైల్లోని ఫిర్యాదులు పెట్టెను తెరిపించారు. వంటకు ఆహార ముడి సరుకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ మల్లేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షణ్ముఖ శ్రీ, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు అద్భుతం... ఎంపీ, ఎంఎల్ఏలు.

### ఎంఎల్ఏ ఆనందరావుపై ప్రశంసల జల్లు..



అమలాపురం, జనవరి17, ప్రభాతవార్త సురసేనాయానాం (ఆంధ్రా గోవా కోకో బీచ్) సముద్రతీరాన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయని అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధూర్,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ప్రభుత్వ విప్,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రశంసించారు. సంక్రాంతి బీచ్ ఫెస్టివల్ ముగింపు వేడుకల్లో ఎంపీ, ఎంఎల్ఏ లు ముఖ్య అతిథులుగా హాజరై అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ సంక్రాంతి సంబరాల వేడుకను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"కోనసీమ సంస్కృతిని,సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఎమ్మెల్యే ఆనందరావు ఇంత ఘనంగా వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరం అని కొనియాడారు. లక్షలాది మంది ప్రజలను, యువతను ఏకతాటిపైకి తెచ్చి, ఒక పండుగను ప్రజా ఉత్సవంగా మార్చడం ఎంఎల్ఏ అయితాబత్తుల దక్షతకు నిదర్శనం అని ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ కేవలం అభివృద్ధిలోనే కాదు, ప్రజలకు వినోదాన్ని, మన సంస్కృతిని అందించడంలోనూ మేటి అని నిరూపించారు అని అన్నారు. ఎంఎల్ఏ బండారు సత్యానందరావు మాట్లాడుతూ "ఇంత పెద్ద ఎత్తున జనసందోహాన్ని క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయ మని సంకల్పం గొప్పది అని అన్నారు. ఎంఎల్ఏ దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ "ఆంధ్రా గోవా తీరంలో ఈ వేడుకలు సరికొత్త చరిత్రను సృష్టించాయని నియోజకవర్గ ప్రజల పట్ల చూపిస్తున్న ఈ ప్రేమే ఆనందరావు ను అగ్రస్థానంలో ఉంచుతుందన్నారు."యానాం కోకో బీచ్‌లో జన జాతరగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంక్రాంతి ముగింపు వేడుకలు ఆనందాతిరేకాన్ని మిన్నంటాయి. డ్యాన్స్, స్టార్ సింగర్స్ పాటలు, బాణాసంచా వెలుగులు ముగింపు వేడుక అద్భుతమని లక్షలాది మంది ప్రజల మధ్య చరిత్ర సృష్టించిన ఘనత పలువురు నేతలు కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు అతిథుల ను శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో అముడా చైర్మన్ అల్లాడ అల్లాడ స్వామినాయుడు, కల్వకొలను తాతాజీ,ఆకుల రామకృష్ణ, దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో ప్రజలు, పర్యాటకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps